


నేటి దినపత్రిక

# సూర్య

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

www.suryaa.com

సోమవారం 24 నవంబర్ 2025 పేజీలు 04


# తూచిందే.. తూకం

## - రాళ్లు, రప్పలతో తూకాలు- క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయని అధికారులు

**లక్షెట్టిపేట, నవంబర్ 23, ప్రత్యేక కథనం:**

తూకాల్లో మోసాలతో వినియోగదారులు మోసపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక రాళ్లు, ఇతర వస్తువులతో తూకాలు వేస్తున్నారు. దీంతో సరైన తూకం రాక వినియోగదారులు నష్టపోతున్నారు. ప్రతీ ఏడాది తూకం వస్తువులను పరీక్షలు చేయించాల్సి ఉండగా వ్యాపారులు ఆ వైపు దృష్టి సారించడం లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదు. కనీసం దాడులు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం కొనుగోలు చేసే కూరగాయలు, పండ్లు, బియ్యం, పప్పు, మాంసం వంటి వస్తువులను కొనుగోలు చేసే సమయంలో బాట్లు(తూనిక పరికరాలు) లేకపోవడం సాకుతో రాళ్లతో తూకం వేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు.

### మూడు నెలలకు ఒకసారి

తూకాల బాట్లను అధికారులు ఏడాదిలో నాలుగు సార్లు పరిశీలించాల్సి ఉంటుంది. బాట్లపై ఆంగ్ల అక్షరాలను గుర్తులుగా వేస్తారు. ఏడాదిని నాలుగు భాగాలు విభజిస్తారు. ఏ, బీ, సీ, డీ లుగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ముద్ర వేస్తారు. ఉదాహరణకు బాటుపై 2025 ఏ ముద్ర వేస్తే జనవరి నుంచి మార్చి వరకు చెల్లుబాటు అవుతుంది. అదేవిధంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు బీ అక్షరం, జూలై నుంచి సెప్టెంబర్ వరకు సీ అక్షరం, అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు డీ అక్షరం తూకం బాట్లపై వేస్తారు.

### అప్రమత్తతే ప్రధానం

వినియోగదారులు కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా తూకం సమయంలో బాట్లను గమనించాలని, తూకాలు డిజిటల్ అయితే సున్నా ఉందో లేదో చూసుకోవాలని సూచిస్తున్నారు. బాటుకు వెనుక భాగంలో ముద్రను చూసుకోవాలని, అధికారులు ప్రతి రెండేళ్లకు ఒకసారి సీసంతో ముద్ర వేసి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తా రని, ముద్ర ఒకవేళ ఊడితే తిరిగి అధికారులతో వేయించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ప్యాకింగ్లో ఉన్న వస్తువులను కొనుగోలు చేసే సమయంలో ఖచ్చితంగా వాటిపై వివరాలు ఉన్నాయే లేదో చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



### కూరగాయల తూకంలో తేడా ఉంటుంది
### - నర్సమ్మ, లక్షెట్టిపేట పట్టణవాసి

కూరగాయల కొనుగోలు సమయంలో వ్యాపారులు రాళ్లు తూకంగా వాడు తున్నారు. తూకాలు సరిగ్గా ఉంటున్నాయో లేదో తెలియడం లేదు. అవసరం కాబట్టి కొనుగోలు చేయక తప్పడం లేదు. గ్రామాల నుంచి కూరగాయలు, తినుబండారాలు, విక్రయించే వారు వస్తున్నారు. వీరంతా దాదాపుగా రాళ్లను తూకాల కోసం వాడుతున్నారు.

### ఫిర్యాదులు చేస్తే చర్యలు
### - విజయ్ కుమార్, ఇంచార్జీ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి, మంచిర్యాల.

వినియోగదారులు మోసపోయినట్లు అనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయవచ్చు. ముఖ్యంగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. తూకాల్లో మోసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాళ్లు తూకం బాట్లుగా వాడవద్దు.

---

## కలెక్టరేట్ కార్యాలయంలో
# శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం అని అదన పు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు.ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




## సత్యసాయి బోధనలు చాలా అద్భుతం




---

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### - తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**శ్రీరాంపూర్, నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం నుంచి అమలులోకి వస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గను కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేఖ చట్టాల పై రైతాంగ పోరాటం ఢిల్లీలో చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారో అదేవిధంగా ఐక్యతతో పోరాడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపునిస్తోందని అన్నారు. భారతదేశంలో కార్మిక వ్యతిరేక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం,బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రంగాలలో వ్యతిరేకమైనటువంటి చట్టాలను తీసుకొస్తుంది. పార్లమెంట్లో, చట్టసభల్లో అనుకుంటేనేమీ ప్రతిపక్షాలలో ఐక్యత లేకపోవడం అయితేనేమి కేంద్రంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం గెలిసినప్పటికీ పూర్తి మెజార్టీ రాకపోయినా బీహార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల నాయకుల మద్దతుతోని వీర్రవీగుతోందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం దాంట్లో భాగంగానే 2019లో చట్టసభల్లో ఆమోదం పొందినటువంటి వేతనాలకు సంబంధించిన కోడులైతేనేమి, అలాగే కరోనా సమయంలో 2020లో సేఫ్టీకి సంబంధించిన,ఇండస్ట్రియల్ రిలేషన్కు సంబంధించిన,అలాగే సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన ఈ మూడు కోడులకు కూడా 2020లో ఆమోదం పొందినటువంటివి మనం చూశాం.2019లో తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా 2020 జనవరిలో సమ్మె చేయడం జరిగింది. అలాగే 2020 సెప్టెంబర్లో వచ్చినటువంటి ఈ మూడు చట్టాల పైన వ్యతిరేకంగా నవంబర్లో మరోసారి సమ్మె చేయడం జరిగింది.ఇలా సమ్మెలు చేసినప్పటికీ అన్ని సంఘాలు,నేషనల్ ట్రేడ్ యూనియన్లతో పాటుగా వివిధ రాష్ట్రాల ప్రాంతీయ కార్మిక సంఘాలు కూడా ఐక్యంగా నిలిచి ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఉద్యమించిన సందర్భంగా కొంత సమయం తీసుకుని అమలుచేయకుండా మళ్లీ శుక్రవారం నుండి భారతదేశంలో ఈ నల్ల కార్మిక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని నోటిఫికేషను చేసినట్లుగా మనకు తెలుస్తుందని ఆయన అన్నారు. బీహార్ ఎన్నికల్లో గెలిచామని పూర్తి మెజార్టీ మాకు ఉంది అని భావించి అహంకారంతో కార్మిక వ్యతిరేక, ఉద్యోగులకి, కార్మికులకు వ్యతిరేకంగా చేస్తుంది. యాజమాన్యానికి ఎంప్లాయిస్కి అనుకూలంగా ఉండే చట్టాలని తీసుకురావడం చాలా బాధాకరమైన విషయం. బిజెపి తీసుకొచ్చిన కోడ్ల వల్ల కార్పొరేట్ కంపెనీలకుగాని బడా పెట్టుబడిదారులకు వ్యాపారవేత్తలకు అనుకూలంగా ఉన్నాయని విదేశీ సంస్థలకు గాని, దేశంలో ఉన్నటువంటి అనుకూల శక్తులు అయినటువంటి అదాని,అంబానీ లాంటి కంపెనీలకు అనుకూలంగా ఉండే విధంగా చేసే భాగమే ఈ నాలుగు లేబర్ కోడులు.అలాగే కార్మికులకు సంబంధించిన విధానాలను చూసినట్లయితే గతంలో ఉన్నటువంటి చట్టాలు ఏడుగురు కార్మికులు కలిసి ఒక యూనియన్ స్థాపించుకుని అవకాశం ఉంటుంది కానీ ఒక సంస్థలో పనిచేస్తున్న మెంబర్లలో 15% మెంబర్లు కంటే ఎక్కువ ఆమోదం ఉంటేనే యూనియన్ స్థాపించుకోవడానికి అవకాశం ఉంటుంది ఇది ప్రమాదకరమైన విషయమని అర్థమవుతుంది.



( మిగితా...2లో )

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## - తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

ఇది ప్రమాదకరమైన విషయమని అర్థమవుతుంది. అందులో భాగమే ఈ నాలుగు లేబర్ కోడలు కొత్తగా యూనియన్లు పెట్టే అవకాశం లేకుండా చేయడమే ముఖ్య ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వ ఉద్దేశమే ఈ నాలుగు లేబర్ కోడలు. స్పెషల్ ఎకనామికల్ జూన్లో ఐటీ అయితేనేం ఇతర సంస్థలయితేనేమి కొత్తగా యూనియన్లు పెట్టుకుని అవకాశం లేకుండా చేసే ఉద్దేశంలో భాగమే ఈ నాలుగు కోడలు బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. ఈరోజు దేశంలో ఎక్కడా కూడా పర్మినెంట్ కార్మికులు లేకుండా చేయాలని ఉద్దేశంతోనే ఈ నాలుగు కోడలను అమలుపరుస్తుంది. కార్మికులు అవసరము ఉన్నన్ని రోజులు కంపెనీలు వాడుకొని, అవసరం లేనప్పుడు తీసివేసే విధంగా ప్రైవేట్ కార్మికులుగా వాడుకోవాలని ఉద్దేశం అంతేకాకుండా ప్రతి కార్మికుడు రోజుకు ఎనిమిది గంటలు పని చేయాలనే హక్కును పోరాడి సాధించుకున్న హక్కును తీసివేసి 12 గంటలు చేయాలని నిబంధనలు తెలుస్తుంది. 12 గంటలు పనిచేస్తే నాలుగు గంటలు ఓవర్ టైం పేమెంట్ చెల్లించిన అవసరం లేకుండా మరసటి రోజు నాలుగు గంటల పని సమయాన్ని తగ్గించుకుంటే సరిపోతుందని వారంలో 48 గంటలు పనిచేయాల్సి ఉంటుందని నిబంధనలను ఈ నాలుగు కోడలు పొందుపరచడం జరిగింది. ఈ విధంగా కార్మికుడికి హక్కులను ఒక్కొక్కటి కాలరాస్తూ కార్మికునికి అన్యాయం చేస్తుందని బిజెపి ప్రభుత్వం బడా పారిశ్రామిక కంపెనీలకు అనుకూలంగా ఈ నాలుగు కోడలను పొందు పరుస్తున్నట్టుగా ఉన్నది. కార్మికుడి పిఆర్సి, ఏజ్ బోర్డు పెంచకుండా కార్మికుడి పెన్షన్ విధానము లోకి వస్తే కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు 2004 నుంచి పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేసింది. కార్మికుడు దాచుకున్న పెన్షన్ అమౌంట్ నుండి వడ్డీ మాత్రమే పెన్షన్ రూపంలో వస్తుంది కార్మిక వ్యతిరేక విధానాలను అధిగమించాలంటే కార్మిక సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీలను కూడా ఏకం చేసి ముందుకు వెళ్ళితే కార్మికుని హక్కుల సాధించుకోగలుగుతాము వచ్చే మంగళవారం రోజు అన్ని సింగరేణి బావులపైన, అన్ని డిపార్ట్మెంట్ల పైన నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేయడమే కాకుండా నల్లజెండాలతో ప్రదర్శన చేసి మా యొక్క కార్మికులను ఐక్యం చేసి నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులకు సంబంధించి చట్టాలను దహనం చేసే కార్యక్రమానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిర్వహించబోతుంది. దేశంలో ఉండే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీలు గడ్డం మహిపాల్ రెడ్డి, వెంగల కుమారస్వామి, గొర్ల సంతోష్, తొంగల రమేష్, బ్రాంచ్ ట్రెజరర్ జగదీష్, పిట్ సెక్రటరీలు వెంకట్ రెడ్డి, గడ్డం మల్లన్న, రాజు నాయక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు రామారావు, రాజేంద్రప్రసాద్, నరేష్, నాయకులు మల్లికార్జున్, రమేష్, రామినేని ప్రమోద్, మెగిలి కుమార్, మల్లేష్, వేణు, నరసింహ స్వామి, జె. శ్రీనివాస్, సబ్బని శ్రీనివాస్, సప్పరాజు, సురేందర్ రెడ్డి, సుభాష్ సాయి, వెంకటేష్, నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బోధనలు చాలా అద్భుతం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కైలాస నగర్‌లో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది జన్మదినోత్సవ మహోత్సవాల్లో స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలకు శుభారంభం చేశారు. అనంతరం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అన్ని కులాలు, మతాలకు అతీతంగా ప్రేమ, సేవ, మానవత్వం బాబా సందేశం. ఆయన సేవా ధ్యేయాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది," అని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా యువతకు ప్రయోజనకరంగా ఉండే సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు భూమి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున తాను కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యుడు పాయల శంకర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందిని మానవత్వ మార్గంలో నడిపించాయి. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆయన జన్మదినం ఘనంగా నిర్వహించడం విశేషం. ఆదిలాబాద్‌లో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కోసం నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు. రిమ్స్‌లో ప్రతిరోజూ కొనసాగుతున్న అన్నదానం ఎంతోమందికి ఉపయుక్తంగా మారిందని, ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు సమాజ మార్పుకు దోహదపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆలయ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్‌లను శాలువాలతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు.ఈ శతాబ్ది వేడుకల్లో డివైఎస్‌ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బ్రతికివుంటే బీసీలకు ఇంత అన్యాయం జరిగేదా..? - బీసీ విద్యార్థి జేఏసీ



**బెల్లంపల్లి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ, లా కళాశాల లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిన్న ఇచ్చిన జీవో 46 ను వెనక్కి తీసుకోని బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ చట్టభద్దత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని వారు తెలిపారు. పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీ లకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లు ఇవ్వడం చాలా అన్యాయం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం అంశంపై ముఖ్య మంత్రి అఖిల పక్ష రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి దేశ ప్రధానమంత్రి, రాష్ట్రపతి కి వినతిపత్రం ఇవ్వాలి. ఇండియా కూటమి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేట్ బిల్లు పెట్టి, తీర్మానం ప్రవేశం పెట్టి చర్చ పెట్టాలి అని వారు తెలిపారు. తెలంగాణ లోని బీసీ విద్యార్థి లోకమంత బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమం చేయకపోతే మనకు విద్యా, ఉద్యోగం రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోము అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ లపై పార్లమెంట్ సమావేశాలలో మాట్లాడక పోతే బీసీ ఓట్లతో గెలిచిన ఎంపీ లు అంతా రాజీనామాలు చేసి, బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు కోసం మళ్ళీ ఎన్నికలలో పోటీ చేయాలి అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్, అధ్యక్షులు చేరాల వంశీ, అధికార ప్రతినిధి నూక మధు, విద్యార్థి నాయకులు భూషన్, కంబాలపల్లి మహేష్, శివ, నగేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును సన్మానించిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌కి నిర్మల్ జిల్లా డిసిసిగా నూతనంగా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యేని నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సిహెచ్ భవాని, భైంసా బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కమలా బాయ్, బైంసా మండల ప్రెసిడెంట్ పూజ,ఖానాపూర్ మండల ప్రెసిడెంట్ కలమడుగు శారద, విటల్,దత్తులు శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాబోవు రోజుల్లో పార్టీ మరింత పటిష్టం చేయడానికి వెడ్మా బొజ్జుతో కలిసి రాబోవు స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిపించుకుంటామని నిర్మల్ మహిళా డిసిసి భవాని అన్నారు. ఇందులో దయానంద్, రాజుర సత్యం, కావాలి సంతోష్, నిమ్మల రమేష్, తదితరులు ఉన్నారు.



# మండలంలో ఆర్ఎస్‌పి పుట్టినరోజు వేడుకలు

**చింతలమానేపల్లి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలను చింతలమానేపల్లి మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తా సమీపంలో ఘనంగా నిర్వహించారు. మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్, పార్టీ యూత్ అధ్యక్షుడు బండ శేఖర్, సిర్పూర్ నియోజకవర్గ



నాయకులు జుమిడి సాగర్, మాజీ ఎంపీటీసీ దింద నారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నా, శంకర్ డాక్టర్, ప్రవీణ్, సంతోష్, సంజీవ్, కుమార్, వెంకటేష్ నాగులపల్లి, ప్రభాకర్, శేఖర్, పార్టీ నాయకులు, అభిమానం కలిగిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీకే అధికారాన్ని సాధించేందుకు కృషి చేస్తామని కార్యకర్తలు నినాదాలు చేశారు.

## ఉట్నూర్ సభకు తరలిన

# కోసు పటేల్‌గూడ గ్రామస్తులు

**సిరికొండ, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ జరిగే ఆదివాసీ ధర్మయుద్ధ పోరాట సభకు సిరికొండ మండలం కోసు పటేల్‌గూడ గ్రామస్తులు భారీ సంఖ్యలో బయలుదేరారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొంటూ వలసజాతులు అక్రమంగా పొందుతున్న రిజర్వేషన్లను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సభలో తమ ఆవేదనను తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. మన ఆస్తిత్వాన్ని కాపాడుకునే ధర్మయుద్ధం ఇది. సభను విజయవంతం చేయడం ప్రతి ఆదివాసీ బాధ్యత అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదోరావ్, గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరేంగ వాగు, చందు, జంగు మారుతి, లక్ష్మణ్, ఆనంద్‌రావ్, శివకుమార్, వసంత్‌రావ్, సాగర్, గంగారాం, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.




## లగూడ మున్నారు కాపు యూత్ కార్యవర్గం ఎన్నిక

**తలమడుగు నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

అన్ని కులమతలను గౌరవిస్తూ మన మున్నూరు కాపు సంఘాన్ని కూడా బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అనిల్ ప్రవీణ్ లు అన్నారు. బోరజ్ మండలంలోని గూడ గ్రామ మున్నూరు కాపు నూతన యువజన సంఘం ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చిన్నం అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి ప్యాలపు ప్రవీణ్ కార్యవర్గం సభ్యులు కుంట సచిన్, శ్రీకాంత్, బదరి దత్తు, గజానన్ లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం స్థానికులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రెడ్డి సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కడెం,నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం 80 లక్షల వ్యయంతో నిర్మించిన రెడ్డి కుల సంఘం నూతన భవనం ను ఖానాపూర్ ఎమ్మెల్యే వేదమ బొజ్జు పటేల్ ప్రారంభించారు. గ్రామంలో రెడ్డి కుల సంఘం ఆధ్వర్యంలో నూతన భవనం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ఏ ఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ , కడం మాజీ జడ్పిటిసి పి శ్రీనివాసరెడ్డి , రెడ్డి కుల సంఘం అధ్యక్షులు మల్లా రెడ్డి, కోశాధికారి మధుకర్ రెడ్డి, కన్నాపూర్ మాజీ సర్పంచ్ ఎల్ నరేందర్ రెడ్డి, రెడ్డి కుల సంఘం నాయకులు ముసుకు రాజేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పి రాజేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రాధ కృష్ణ రెడ్డి, రెడ్డిపల్లె భూమారెడ్డి, కె రవీందర్ రెడ్డి , యమ్.శ్రీనివాసరెడ్డి ,మల్లారెడ్డి, భూమారెడ్డి ,రెడ్డి కులస్తులు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన

## కొరకు పాటుపడ్డ మహనీయుడు

### కలెక్టరేట్ లో ఘనంగా పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం కలెక్టర్ సమావేశమందిరంలో పుట్టపర్తి సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో రత్నకళ్యాణి, సేవా సమితి సభ్యులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి తమ భక్తిని చాటారు. పలువురు మాట్లాడుతూ, సత్యసాయి సమాజానికి



ఎన్నో విలువైన సేవలు చేసారని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం, త్రాగునీరు, వంటి సేవలను అందించారని వివరించారు. సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన కొరకు పుట్టపర్తి సత్యసాయి పాటుపడ్డారని వివరించారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భీమ్ సేన్, కన్వీనర్ హరి చరణ్, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### డయాలసిస్ రోగులందరికి మెరుగైన

## వైద్య సేవలు అందించాలి

### -రాథోడ్ రమేష్

**కాగజ్నగర్,నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డయాలసిస్ కేంద్రంలో కిడ్నీ బాధిత రోగులకు సరిపైన బెడ్లు లేక కేవలం 5 బెడ్లు మాత్రమే ఉండడంతో అత్యవసరంగా డయాలసిస్ అవసరం ఉన్న రోగులు ఇతర పట్టణాలకు డయాలసిస్ కొరకు వెళుతూ అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకుంటున్నారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఆయాసంతో, అలసటతో నడవలేని స్థితిలో వేరే పట్టణాలకు వెళ్తూ శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి గతంలో కౌటాలలో, జైనూరులో డయాలసిస్ సెంటర్లు మంజూరు అయి ఏడాది గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు డయాలసిస్ సెంటర్ల ఊసే ఎత్తని అధికారులు, నాయకులు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు నాయకులు స్పందించి కౌటాలలో, జైనూరులో డయాలసిస్



సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలని, సుదూర ప్రాంతాలకు వెళ్తూ ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ డయాలసిస్ కేంద్రాల్లో వైద్యం చేయించుకుంటున్న మిగిలిన రోగుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని, డయాలసిస్ చేయించుకోవడానికి డబ్బులు లేక తీవ్రంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కెరమెరి మండలం కరన్జీవాడ గ్రామానికి చెందిన షెల్కే ఉత్తం ను అతని ఊరు వెళ్లి అతని ఇంటి దగ్గర ఉత్తమ్ ను కలిసి ఆయన పడుతున్న అవస్థలు, బాధలు వింటుంటే మనసు తరుక్కుపోతుందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి జిల్లా కేంద్రంలో ఉన్న డయాలసిస్ కేంద్రానికి అదనంగా 20 బెడ్లు ఏర్పాటు చేసి డయాలసిస్ అవసరమున్న రోగులను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ కొమరం భీమ్ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ విజ్ఞప్తి చేశారు.

## షుగర్ వ్యాధి గురించి అవగాహన సదస్సు

### డా. కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్నగర్,నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

లయన్స్ క్లబ్ ఆఫ్ కాగజ్ నగర్ - కొత్తపేట వారి ఆధ్వర్యంలో కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మార్వాడి యువ మంచ్ వారి సహకారంతో కాగజ్ నగర్ పట్టణ ఆర్. టి. సి. బస్ స్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ, అవగాహన శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ప్రోగ్రాం చైర్ పర్సన్ లయన్ డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ మరియు అవగాహన శిబిరము ప్రతి ఆదివారము ఉదయం 08-00 గం.ఎ నుండి 10-00 గం.ఎ వరకు నిర్వహిస్తామని ఈ సదవకాశాన్ని ప్రజలు




సద్వినియోగ పరుచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ అధ్యక్షులు రతన్ గేన్, జెడ్ సి లయన్ శాంతి కుమార్,లయన్ కార్యదర్శి అరుణ్ లోయ, లయన్ కోశాధికారి రవి వర్మ, లయన్ డా. భాను ప్రకాష్, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో ఎన్ఎంఎంఎస్

## పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకేంద్రంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో ఆదివారం ఉదయం 9:30 నుండి పగలు 12:30 వరకు జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షల్లో 1043 విద్యార్థుల గాను 1017 విద్యార్థులు హాజరుకాగా 26 మంది విద్యార్థులు గైరాజరయ్యారు హాజరు శాతం 97.5 కాగలదు. పరీక్ష



నిర్వహణ కొరకు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లెవెల్ అబ్జర్వర్లను ప్రత్యేకంగా నియమించారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు తో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించారు.


### భవితా కేంద్రాల యందు వికలాంగ

### విద్యార్థుల సేవల నిమిత్తం తాత్కాలిక

### ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు

**నిర్మల్ నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర శిక్ష నిర్మల్ జిల్లాలో గల విలీన విద్య విభాగంలోని భవితా కేంద్రాల యందు వకలాంగ విద్యార్థుల సేవల నిమిత్తం మండల కేంద్రాలలో గల ఈ



క్రింద తెలుపబడిన ఉద్యోగాలకు అర్హత గల నిర్మల్ జిల్లా అభ్యర్థుల నుండి 2025 - 26 విద్యా సంవత్సరమునకు ధరఖాస్తులు కోరబడుచున్నవి. కావున ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తు/బయోడేటా ఫారంతో పాటు అర్హతల ధృవీకరణ జిరాక్స్ పత్రాలు మరియు 2 పాస్పోర్ట్ ఫోటోలు జతచేసి వాటిని తేదీ 24 -11 - 2025 ఉదయం 10 గం ల నుండి తేది 01-12-2025 సాయంత్రం 4 గం ల లోపు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం, నిర్మల్ నందు సమర్పించుటకై తెలియజేయనైనది. దరఖాస్తు ఫారాలు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లో లభించును. ఉద్యోగ వివరాలు, అట్టి ఉద్యోగమునకు అర్హతల వివరాలు ఈ క్రింది పట్టికలో వివరించనైనది.

### సింగరేణి సీనియర్ క్రీడాకారుల స్నేహపూర్వక

## క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన నూతన డిసిసి

### అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి

**రామకృష్ణాపూర్, నవంబర్ 23,, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కోల్ ఫీల్డ్ వెటరన్ క్రీడాకారుడు కబీర్ ఈ నెల పదవి విరమణ చేయుచున్న సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి సీనియర్ క్రీడాకారుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆదివారం స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించడం జరిగినది. ఈ మ్యాచ్ ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి. క్రీడాకారులు, మ్యాచ్ నిర్వాహకులు స్వతహాగా ఫుట్బాల్ క్రీడాకారుడైన పిన్నింటి రఘునాథరెడ్డి ని డీసీసీ ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, గోపు రాజం, ఆకుల వెంకటస్వామి, బోనగిరి రవీందర్, కట్ల రమేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, కుర్మ సురేందర్, వెంకట్ రెడ్డి, సిద్దు, రాంసాయి సింగరేణి క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



### ఘనంగా మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి

**లక్సెటిపేట, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి వేడుకలను బీసీ, ఎస్సీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలను



కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ఆయన ఆలోచనలను బీసీ వర్గాల్లో తీసుకెళ్లి ముందుకు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా నాయకులు కర్ర లచ్చన్న, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మల్లేష్, బీసీ జిల్లా నాయకులు మధుసూదన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి, మాజీ చుంచు చిన్నయ్య, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు

**పెంచికల్ పేట్, నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను సత్య సాయి భజన మండలి, సేవ దళ్ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం రోజు పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని కోదండ రామాలయం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ సదన్ లో ఉదయం ఓంకారం, నగర సంకీర్తన, పతాక ఆవిష్కరణ, అభిషేకం,



పూజ, వేద పఠనం, మధ్యాహ్నం 12 గంటలకు సామూహిక భజన, మంగళ హారతి, నారాయణ సేవ, అనంతరం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం దీపాలతో దీపాలంకరణ, కేక్ కటింగ్, మంగళహారతి ఉయ్యాల సేవ, ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలపై విద్యుత్ వినియోగదారుల

## ఫోరం చైర్ పర్సన్ కు వినతి పత్రం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేటట్లు చేయాలని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ నారాయణకు జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మల్ జిల్లా చైర్మన్



ఎం.ఎ.వకీల్ వినతి పత్రం సమర్పించారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయము, విద్యుత్ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లినారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే ఖానాపూర్ మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించినారు. అనంతరం జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ను పూల బోకేతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ సీనియర్ నాయకులు మమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, పిల్లి శ్రీనివాస్, షేక్ నయీమ్, మియాబాయ్ తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**నెన్నెల, నవంబర్23, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని నెన్నెల, మైలారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఎంపీడీవో హైమద్ హై మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అమృత మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజికంగా శక్తివంతమైన స్థానం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ గౌడ్, గట్టు మల్లేష్ ,తోట శ్రీనివాస్ గట్టు భానేష్ , గురునాథం మల్లాగౌడ్, కొమ్ము శ్రీనివాస్ మంచర్ల వెంకటేష్, కొమ్ము రాజన్న యాదవ్, సందినవేణి సాయి, మంచర్ల సతీష్, ఏపీఎం త్రయంబకేశ్వర్ , ఐబి సిసి ప్రకాష్ గౌడ్, సిసి లు సత్యనారాయణ గౌడ్ , గంగరాజు, వసంత్, ఎమ్మెస్ సిబ్బంది, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా ఇందిరమ్మ చీరెలు

### గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**మామడ, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండల కేంద్రంలో గంగపుత్ర సంఘ భవన కళ్యాణ మండప (షెడ్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమిపూజ





చేసారు. కళ్యాణ మండపం పూర్తి నిర్మాణానికి అదనపు నిధులు త్వరలో మంజూరు చేసి పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంఘసభ్యులు ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించి సన్మానించారు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపు రెడ్డి, నవీన్, గోవర్ధన్ రెడ్డి, రమణ, సూరి, భాస్కర్, వెంకటేశ్వర్ రావ్, శ్రీను, మల్లయ్య, రాజు, ఆశన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబా

## శత జయంతి వేడుకలు

**ఖానాపూర్ టౌన్ ,నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉదయం పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కేక్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో భజన కన్వీనర్ రత్నాకర్ రావు, గోసంపల్లి కన్వీనర్ బలాస్టు రాజేశ్వర్, సభ్యులు సత్తయ్య, ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్, ఆత్మ చైర్మన్ తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

### పెంచికల్ పేట్ మండలం

## సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

**పెంచికల్ పేట్, నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్**



పెంచికల్పేట్ మండలంలోని 12 గ్రామపంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. చెడువాయి సర్పంచ్ (జనరల్),దరోగపల్లి - (జనరల్ మహిళ),పోతేపల్లి-(ఎస్సీ,),బొంబాయి గూడ -(బీసీ), కొండపల్లి -(ఎస్టీ,)మురళిగూడ - (ఎస్టీ), ఎల్కపల్లి - (ఎస్సీ),కమ్మర్ గాం - (జనరల్), లోడ్పల్లి -(జనరల్ మహిళ),ఎల్లూర్ - (జనరల్),పెంచికల్ పేట్-(జెనరల్), అగర్ గూడ -(ఎస్సి )రిజర్వేషన్లను ఖరారు అయ్యాయి.

## పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న పోలీసులు

**భీమిని, నవంబర్23, సూర్య మేజర్ న్యూస్:**

పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమిని గ్రామంలో ఆదివారం పేకాట ఆడుతూ పట్టుబడ్డట్టు ఎస్ ఐ ఎం. విజయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు, నమ్మ దగిన



సమాచారం మేరకు భీమిని గ్రామనికి వెళ్లి అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామరు, శ్రీకాంత్, ప్రవీణ్, దశరథ్, తిరుపతి, వెంకటేష్, సాయి అను ఆరుగురిని పట్టుకొని వారి దగ్గర నుండి 52 పేక ముక్కలు, 6సెల్ ఫోన్లు 7500/- రూపాలను స్వాధీనం చేసుకున్నారు. వెంట పోలీస్ సిబ్బంది ప్రవీణ్ కుమార్ వెంట ఉన్న ట్లు ఎస్ ఐ తెలిపినారు.

## కరాటే పోటీల్లో నస్పూర్ విద్యార్థిని ప్రతిభ

**నస్పూర్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

ఫోర్త్ తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ కరాటే-కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 పెద్దపల్లిలో ఆదివారం జరిగింది. సీ.సీ.సీ నస్పూర్‌కి చెందిన వి జోష్మిత బ్రౌన్ అండ్ బ్లాక్ బెల్ట్ స్పారింగ్ విభాగం లో ఛాంపియన్షిప్స్ కైవసం చేసుకుంది. మెడల్ సాధించిన విద్యార్థిని వి కరాటే అకాడమీ మాస్టర్ పోచంపల్లి వెంకటేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పలువురు అభినందించినారు.




### -చిర్రకుంట, పొన్నారం గ్రామల్లో ఆడ పడచులకు చీరెల పంపిణీ

**మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహిళా సంక్షేమ పథకంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ ఆడ పడచులకు చీరెలు పంపిణీ చేయగా, పొన్నారం గ్రామ పంచాయతీలో మండల కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. అక్రమాలు చోటుచేసుకోకుండా లబ్ధిదారుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఆధార్ ధృవీకరణ వ్యవస్థను ఉపయోగిస్తున్నామని, 18 ఏళ్లు నిండి, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ గ్రామీణ, పట్టణ మహిళకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ చీరెల పంపిణీ కార్యక్రమంలో చిర్రకుంట గ్రామం నుండి ఐకేపీ సీసీ చారీ, వీఓఏ లు పద్మ, సంధ్య పాల్గొనగా, అదేవిధంగా పొన్నారం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, కాంగ్రెస్ గ్రామ నాయకులు బొజ్జ రాములు, గోసిక వినయ్ కుమార్, సీఏ తిరుమల వీఓ సుమలత, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, గ్రామపెద్దలు సంకె శ్రీనివాస్, వాల రవీందర్ రావు, బత్తుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## శుద్ధ నీటి యంత్రాలు సమర్ధవంతంగా పని చేయాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పర్చేజ్ విభాగానికి సంబంధించిన అంశముల పై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న వివిధ గనులు, విభాగాల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫికేషన్ యంత్రాలు, వాటి పనితీరు, మెయింటెనెన్స్, అవసరమైన పరికరాల లభ్యత పై సంబంధిత అధికారులు సమావేశంలో విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఏరియాలో గనుల్లో పనిచేసే



ఉద్యోగులకు సమయానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా శుద్ధ నీటి యంత్రాలు సమర్థవంతంగా పనిచేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. యంత్రాలకు అవసరమైన విడి భాగాలు, కెమికల్స్, సర్వీసింగ్ సామాగ్రి లభ్యతలో ఎలాంటి లోటు తలెత్తకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. యంత్రాలు సరిగా పనిచేయడానికి అవసరమైన పర్చేజ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని, ఫైళు, టెండర్లు ఆలస్యం కాకుండా తక్షణం పూర్తి చేయాలని రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ఎస్ఓ టు జిఎం కుర్మా రాజేందర్, ఏజీఎం ఫైనాన్స్ పి. సుమలత, ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఏ. వెంకటేశ్వర రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు శ్రీధర్, రవి కుమార్, డీజీఎంలు రాజన్న, మల్లయ్య, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సి.హెచ్.పి.ఎస్.ఇ చంద్రలింగం, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఇంజనీర్ నాగ రాజు, వివిధ గనుల మేనేజర్లు, గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక శ్రీ సాయి ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం ఇందిర మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.



కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదం తో ముందుకు వెళుతున్నామని తెలిపారు. అంతకుముందు తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలానికి మొత్తం 7160 చీరలు వచ్చాయని తెలిపారు. వీటిలో 6840 చీరలు 6.30 మీటర్లు, 320 చీరలు 9 మీటర్ల పొడవు ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో పంపిణీ కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకతి శ్రీనివాస్, ఆరీఫ్, పింగళి రమేష్, సుమన్ రవీందర్, ఏ పీ ఏం భూమక్క, సీసీ లు లచ్చన్న, సురేందర్, వసంత లక్ష్మీ, జనార్దన్, సుమలత, వీఓ లు, సభ్యులు పాల్గొన్నారు.

### కేకే ఓసి పిఓబి ప్లాంట్ లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం

## ప్లాంట్ ను ప్రారంభించిన సింగరేణి ఉన్నతాధికారులు

**మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

వేగవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న సింగరేణి అదే ఒరవడితో మందమర్రి ఏరియాలోని కేకే ఓసిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఓబి (ప్రాసెస్డ్ ఓ.బి) ప్లాంటులో ఆదివారం సింగరేణి ఉన్నతాధికారులు బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. ఈ మేరకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమల రావు, జనరల్ మేనేజర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి దేవేందర్‌లు ఏరియాలోని కేకే ఓసిలో గల పి.ఓ.బి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే ఓసి లో పిఓబి (ప్రాసెస్డ్ ఓ.బి) ప్లాంటు ట్రయల్ రన్ పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభమైనట్లు వారు తెలియజేశారు. ఈ పిఓబి ప్లాంట్ వలన భవిష్యత్తులో కాసిపేట-01, కాసిపేట-02 గనులలో సాండ్ స్టోవింగ్, డిపిల్లరింగ్‌కి అంతరాయం కలగకుండా ఉంటుందని వారు అన్నారు. ఈ పిఓబి ప్లాంట్ నిర్దేశించిన లక్ష్యం




కంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి ఆదర్శంగా నిలవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిపిఏ రీజియన్ జిఎం సేఫ్టీ రఘు కుమార్, ఎస్ఓ టు జిఎం జి లలితేంద్ర ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సోక్లస్ట్-2025 క్రీడల ముగింపు వేడుకలు

**మందమర్రి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

క్రీడా వాతావరణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి నూతన క్రీడా విధానాలను అమలు చేసి ప్రోత్సాహక క్రీడల్లో భాగంగా ఏరియాలో నిర్వహించిన సోక్లస్ట్-2025 క్రీడల ముగింపు వేడుకను ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమల రావు, జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్ లకు, అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి విచ్చేసిన అధికారులు, వారి కుటుంబ సభ్యులకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళ టెన్నిస్ డబుల్స్ ఫైనల్ ఆటలను అతిథులు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ బలరాం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ఈ సోక్లస్ట్ ( సింగరేణి ఆఫీసర్స్ క్లబ్స్ షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్,) తోపాటు లాన్ టెన్నిస్ క్రీడను కొత్తగా చేర్చడమైనదని, ఈ క్రీడలకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, సంస్థ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 21 నుండి 23 తారీఖు వరకు మూడు రోజులు సాగిన ఈ సోక్లస్ట్ ఆటల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని వారు అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు. గెలుపుఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఈ ఆటలలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని వారు కోరారు. ఇదే స్ఫూర్తితో ముందు ముందు నిర్వహించబోయే ఆటల్లో పాల్గొనాలని అన్నారు. తదనంతరం గత మూడు రోజులుగా సాగుతున్న క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే రఘు కుమార్ బి.పి.ఏ రీజినల్ సేఫ్టీ, భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఓ టు జిఎం లలితేంద్రప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, అబ్దుల్ ఖాదీర్ ఏజెంట్ శాంతిఖని (సో క్లస్ట కోఆర్డినేటర్) అన్ని ఏరియాల సీనియర్ అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.